నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT
# సూర్యాపేట
శుక్రవారం 24 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 24, 2023
SURYAPET
పేజీలు : 12
PAGES



హుజూర్‌నగర్ రోడ్ షోలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, ప్రజలకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి. చిత్రంలో ఎంపీ బడుగుల, నాయకులు కాసోజు శంకరమ్మ, గట్టు శ్రీకాంత్‌రెడ్డి



కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలకు గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

# నీచ రాజకీయాలకు ఓటుతో బుద్ధి చెప్పాలి

3లో..

## తొమ్మిదిన్నరేండ్లలో ప్రజలకు అవసరమైనవన్నీ చేశాం

- తెలంగాణకు కాంగ్రెస్, బీజేపీ చేసిందేమీలేదు
- బీఆర్‌ఎస్ పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం
- మరోమారు ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి కొనసాగించుకుందాం
- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- సూర్యాపేటలో పలు సంఘాలతో ఆత్మీయ సమ్మేళనాలు
- వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరికలు

అరవయ్యేండ్లకుపైగా పాలించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు చేసిందేమీ లేదని, బీఆర్‌ఎస్ పాలనలోనే అన్ని రంగాల అభివృద్ధి తోపాటు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సూర్యాపేటలో గురువారం పలు సంఘాల ఆత్మీయ సమ్మేళనాల్లో మంత్రి పాల్గొని మాట్లాడారు. తొమ్మిదిన్నరేండ్లలో చేసిన అభివృద్ధి కండ్ల ముందు కనిపిస్తున్నదని, ఇది ఆగకూడ దంటే మరోమారు బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు. సిండికేట్ దందాలు, రౌడీ రాజకీయాలు, గొడవలు లేకుండా చేసిన గులాబీ జెండా నీడలో ప్రజలు ప్రశాంతంగా, సుభిక్షంగా ఉన్నారన్నారు. అడుగడుగునా అభివృద్ధిని అడ్డుకున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులు తొమిదిన్నరేండ్లుగా మనం కూడబెట్టుకున్న సంపదను దోచుకునేందుకు వస్తున్నారని, వారికి ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు పెద్దఎత్తున మంత్రి జగదీశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

*– సూర్యాపేట టౌన్, నవంబర్ 23*

# ఉత్తమ్ గతం.. సైదిరెడ్డి భవిష్యత్

- యువకుడైన శానంపూడి తోనే అభివృద్ధి
- ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేశాం
- లిఫ్ట్‌ల పనులు ప్రారంభించాం..
- ఎన్నో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి
- ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉండి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేసిందేమీ లేదు
- ముళ్ల చెట్టుకు నీళ్లు పోసి పండ్లు కావాలంటే రావు
- సైదిరెడ్డిని గెలిపిస్తే నైపుణ్య శిక్షణ కేంద్రమే కాదు ఏదైనా ఇస్తాం
- హుజూర్‌నగర్ రోడ్ షోలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్
- వర్షంలోనూ పెద్దఎత్తున హాజరైన జనం

12



హుజూర్‌నగర్‌లో మంత్రి కేటీఆర్ రోడ్‌షోకు పెద్ద ఎత్తున హాజరైన జనం

'హుజూర్‌నగర్ నియోజకవర్గం గతంలో ఎట్లుండే, నేడు ఎట్ల మారింది. సైదిరెడ్డి నాయకత్వంలో చాలా పనులు చేశాం. ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆర్డీఓ కార్యాలయాన్ని నేనే ప్రారంభించా. నేరేడుచర్లను మున్సిపాలిటీ చేసుకొని అభివృద్ధి చేసుకుంటున్నం. ఈఎస్ఐ ఆసుపత్రి వచ్చింది, సిమెంట్ ఫ్యాక్టరీల్లో పనిచేసే కార్మికులకు మేలు జరిగింది. ఇక్కడ చాలా లిఫ్ట్ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. రెండు సార్లు ఎమ్మెల్యేగా ఉన్నా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేసిందేమీ లేదు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వందల కోట్లతో ముక్త్యాల, జాన్‌పహాడ్ లిఫ్ట్ పనులను ప్రారంభించింది. అన్ని కాల్వలకు లైనింగ్ పనులు కొనసాగుతున్నాయి. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గతం, సైదిరెడ్డి భవిష్యత్. ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే సైదిరెడ్డిని ఆశీర్వదించి మరోమారు అసెంబ్లీకి పంపించాలి. ఇక్కడ కావాలని కోరుతున్న నైపుణ్య శిక్షణ కేంద్రంతోపాటు అన్నీ చేస్తాం' అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. హుజూర్‌నగర్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి మద్దతుగా గురువారం నిర్వహించిన రోడ్ షోలో మంత్రి కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ముళ్ల చెట్టుకు నీళ్లు పోసి పండ్లు కావాలంటే రావని, అభివృద్ధి చేసే సైదిరెడ్డిని కాదని ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఆదరిస్తే మిగిలేది కన్నీళ్లేనని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ ఉండదని, కర్ణాటకలో ఆ పార్టీ ఇచ్చిన హామీలు ఒక్కటీ అమలు కావడం లేదని తెలిపారు. వర్షంలోనూ నియోజకర్గ వ్యాప్తంగా వచ్చిన ప్రజలతో హుజూర్‌నగర్ గులాబీమయమైంది.

*– సూర్యాపేట, నవంబర్ 23 (నమస్తే తెలంగాణ)/నేరేడుచర్ల/హుజూర్‌నగర్*



కోదాడలో ప్రచారానికి వచ్చిన బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్‌కు హారతిచ్చి స్వాగతం పలుకుతున్న మహిళలు

# నిరుపేదలకు అండ గులాబీ జెండా

- మన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం
- కాంగ్రెస్‌వి సాధ్యం కాని హామీలు
- ఆ పార్టీకి ఓటేస్తే కరెంట్ కష్టాలే
- ఎన్నికల ప్రచారంలో బీఆర్‌ఎస్ కోదాడ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్
- బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే కోదాడ దశ మారింది : ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్

4లో..